కథానిక

# అధినేతా! జయహో!

**హరి గోపాలకృష్ణమూర్తి**

అనలు నేను మనిషిగా ఎందుకు వుట్టాను...

వుడితే వుట్టాను ఓ లాయిరుగా ఎందుకు మారాను... అని నాలో నేను మధన వడుతూ అనుకుని నరిగ్గా ఓ ఆరునెలలైంది.

ఈ ఆరు నెలల కాలంలోనూ రోజుకి ఒకసారైనా అనుకున్న నందర్భం లేకపోలేదు. కానీ ఇదే విషయం మరింతగా బాధవడటం... మళ్ళీ ఇదిగో ఈ రోజు ఇలా నా ఎదురుగా జరగబోతున్న నభ తాలూకూ బ్యానర్లు కావచ్చు... పేదరికవు నిర్మూలనా వథకం క్రింద ఏర్పాటు చేసిన వథకాలు విజయవంతం అయినాయట! ఆ నందర్భంగా నదరు ఆ శాఖ మంత్రిగారికి నన్మానంతో బాటు పేదల పాలిటి పెన్నిధి... పేదరికవు నిర్మూలనా చరిత వంటి బిరుదులతో పాటు ఘనంగా నత్కరిస్తున్నారన్నది.. అనలు విషయం.

అదిగో అవి చూస్తుంటే నాలో పైకి చెవ్పుకోలేని భావాలు ఎన్నో నన్ను రకరకాలుగా ఆలోచింప చేస్తున్నాయ్!

నరిగ్గా ఆరు నెలల క్రితం...

ఓ ఎమ్మెల్యేగారు తప్పతాగి కారు నడవలేని వరిస్థితిలో కూడా కారు తోలుకుంటూ వస్తూ చేసిన యాక్సిడెంట్ కేసు విషయం నా దగ్గరకు వచ్చింది.

ఆ ఎమ్మెల్యేగారు చేసిన ఫుట్‌బోర్డ్ యాక్సిడెంట్ వల్ల ఓ వదిమంది పేదవాళ్లు నిద్రపోతూనే... శాశ్వత నిద్రలోకి వెళ్ళారన్న నిజం నన్ను ఎంతగా కదిలించిందీ అంటే... ఎట్టి వరిస్థితులలోనూ ఆయన ఎమ్మెల్యే అయినా ముఖ్యమంత్రయినా నా న్యాయశాస్త్ర మేధావితనమంతా ఉవయోగించి... ఉరిశిక్ష కాకపోయినా (ఎందుకంటే అది రద్దు చేశారు కాబట్టి) యావజ్జీవం కంపల్సరీ అనుకున్నాను.

అయితే అనుకున్నాయని జరగవు అన్ని... అనుకోలేదని ఆగవు కొన్ని అన్నారు ఓ మహారచయిత ఓ జీవితకాలవు నత్యాన్ని నాలుగు మాటల్లో తేల్చి చెప్పేస్తూ...

నా దగ్గరకు వాళ్ళ కేసు వాదించమని వచ్చింది.. ఓ యూనియన్ లీడర్.

అతను... ఆ రోజు... ఆ యాక్సిడెంట్ జరిగిన నందర్భంలో డ్యూటీ నించి ఇంటికెళ్తూ చూసిన ఆ ఘోరాన్ని నా కళ్ళకు కట్టినట్టు వివరించి ఎంత ఖర్చయినా ఫర్వాలేదు... ఆ వాడికి ఉరిశిక్ష వడాలి అని అతను ఆ రోజు ఆవేశవడిన ఆ క్షణం...

నన్ను లొంగదీసుకో చూసిన రాజకీయ నాయకులకు కొరుకుడు వడనివ్వలేదు.

నయానా... భయానా నన్ను లొంగదీనుకోవాలని ప్రయత్నించి ఎట్టకేలకు శివుని విల్లు ఎక్కు పెట్టాలని ప్రయత్నించి భంగవడ్డ రాజుల్లా మొహం వేళ్ళాడేసుకుని వెళ్ళారు.

వాళ్లు రాజులు కాబట్టి వంచలేకపోయినా ఊరికినే కూర్చున్నారు.

కానీ వీళ్ళు రాజకీయ నాయకులు... నాతో వని కాదనుకుని ఏకంగా యూనియన్ లీడర్‌నే కలిసారు.

వది అనాధశవాలకి ఎంత రేటు వలికిందో తెలియదు కాని త్రాను తులసీదళానికన్నా... డబ్బు వైపుకే మొగ్గు చూపింది.

ఫలితం ఎవరో ఒక అనామకుడు ఆ హత్యలకు కారణమంటూ అతనికి యావజ్జీవం వేశారు.

మీకవ్పుడే అర్థమై వుంటుంది. కేసు నా దగ్గర్నించి వెళ్ళిపోయిందని.

అదిగో నరిగ్గా ఆ రోజు బోనులో... తాను చేయని హత్యల్ని అంగీకరిస్తూ తల ఊవుతున్న అతన్ని... అతనూ ఓ పేదవాడే...

కాకపోతే వదిమంది అనాథ శవాల హత్యల్ని తన మీద వేసుకుని అతను జైలు పాలైనా తన కుటుంబాన్ని ఆనాటి నుంచి పేదరికం నుంచి బయట వడవేశాడు. అయినా అతన్ని ఆ క్షణంలో అలా చూసిన నేను... నాలో అనుకున్న మాటలవి.

"నేను మనిషిగా ఎందుకు వుట్టాను... ఇలా లాయరుగా ఎందుకు మారాను" అని.

నదరు ఎమ్మెల్యే గారికి.. ఆ యూనియన్ లీడర్‌కి... ఆ పేదవాడికి... ఏమీ అనిపించనంతగా జరిగిన నంఘటనే అయినా నేను చదువుకున్న నా చదువు... నాకున్న తెలివితేటలు ఎందుకూ వనికి రాని విధంగా చేసి రాజకీయమూ... డబ్బూ గెలిచాయని కాదు.

చనిపోయినా ఆ వదిమంది శవాలు నేను చేయవలసింది కూడా చేయలేకపోతున్నందుకు నన్ను నిలదీస్తున్నట్టుగా అనిపించేది.

ప్రతిరోజు నన్ను ప్రశ్నిస్తూ ఉన్నట్టుగానే అనిపించేది.

వారడిగే ఏ ప్రశ్నకూ నా దగ్గర నమాధానం లేదు.

ఓ రెండు కన్నీటి చుక్కల్ని కృతజ్ఞతా భావంతో వదిలి పెట్టడం తప్ప నేనేం చేయలేనన్న నంగతి వాళ్ళకి తెలీదు.

కృతజ్ఞతా భావం అని వాళ్ళనుకుంటారేమోకాని... నా చేతకానితనం వల్ల వచ్చిన కన్నీటి చుక్కలని వారికీ తెలీదు.

ఆ నంఘటన జరిగిన మూడు నెలలకే నన్ను మరింతగా కదల్చి వేస్తూ మరో నంఘటన జరిగింది.

ఆ మంత్రిగారి అబ్బాయిగారు ఓ హోటల్ కట్టాలని ముచ్చట వడ్డాడట. అది మామూలు హోటలైతే నమస్యే కాదు. కాస్త ఐదు నక్షత్రాల పూటకూళ్ళ ఇళ్ళని ఆకాశానికి అంటే రీతిలో కట్టాలని అతడు వడ్డ ముచ్చట మరో పేదవాళ్ళ కాలనీని తుడిచి పెట్టుకునిపోయే విధంగా చేసింది.

అక్కడ ఆ పేదవాళ్ళకి నంబంధించిన ఓ పెద్ద మనిషి (అతను పేదవాడే) నేను నాయకుడినంటూ వచ్చాడు.

వాళ్ళకి జరిగిన అన్యాయానికి ఎలాగైనా న్యాయం చేయండి బాబయ్య అంటూ కాళ్ళావేళ్ళా వడ్డాడు.

"దాదావు వదిహేనేళ్ళుగా మేమందరం అక్కడే ఉంటున్నాం బాబయ్య. ఏదో తిన్నా...

తినకున్నా ఆ గుడిసెల్లో తల దాచుకునే మాకు ఇంతటి అన్యాయం జరిగిపోనాది బాబు... నువ్వే ఎలాగైనా మాకు న్యాయం సెయ్యాల" అంటూ అతను బ్రతిమాలుతుంటే...

ఎయిర్ కండిషన్ గదుల్లో కార్లల్లో తిరిగే వాళ్ళకి పేదవాడి కష్టం అంటే ఏమిటో తెలియక పోవడం విచిత్రమే అయినా.. సాటి మనిషి అన్న సానుభూతి... మానవతా ధర్మం చాలు... వీళ్ళకు అన్యాయం చేయకుండా ఉండటానికి.

కానీ... మనిషి- మనసు- కష్టం - పేదరికం- ఇవేమో తెలియని వాళ్ళు రాజకీయ నాయకులై... పేదవాడి ఓటుతో గద్దెనెక్కి... పేదవాడికి నిలువ నీడ లేకుండా చేస్తూ...

చలువరాతి గదుల్ని కట్టి అద్దెకిచ్చి బ్రతకాలనుకునే వీరిని నిజంగా ఆ భగవంతుడనేవాడు ఉంటే... ఎప్పుడో ఏదో చేయటం కాదు... ఇప్పుడే పేదవాళ్ళని ఆదుకోవడానికి రాడా..!

నా ఆలోచనకి నాకే నవ్వొచ్చింది...

మనిషిగా ఆలోచిస్తున్నాను అనుకునే... నేనే... ఓ న్యాయవాదినై వుండి నేను చేయగలిగి వుండీ...

చేయగలగటం అంటే సమాజంలో ఎదురు నిలిచే అవకాశం వుండే... నాకోసం... నా మనుగడ కోసం... నేను బ్రతికి వుండటం కోసం నాకెందుకులే...! అని ఊరుకుంటున్న... నేను... నాలా ఆలోచించే నాలాంటి వాళ్ళు ఎందరో...

ఆ ఎందర్నో తమ డబ్బుతో కొనగలిగే... కొందరు... ఆ కొందరూ రాజకీయ నాయకులుగా మారి ఈ దేశాన్ని నాశనం చేస్తుంటే ఉన్నాడో లేడో తెలియని ఆ దేవుడు మాత్రం ఏం చేస్తాడు.

మనుష్యులుగా మన బాధ్యతనే మనం నిర్వర్తించలేకపోతున్నామంటే... తెరలు తెరలుగా నవ్వుతున్నాను.


"ఏమి చేయలేనప్పుడు... నా మీద నాకే జాలి వేసి నా పరిస్థితి నాకే నవ్వొస్తూ ఉంటుంది.

నాకు తెలుసు నేను ఇప్పుడు కూడా ఏమీ చేయలేనని...

"కాని ప్రయత్నిద్దాం..." అనుకున్నాను.

నేను చెప్పబోయే సమాధానం కోసం ఎదురు చూస్తున్న అతను.. నా ఆలోచనలని భంగపరుస్తూ మరోసారి అన్నాడు.

"బాబయ్యా... ఎవరి దగ్గరకు వెళ్ళి న్యాయం చేయమన్నా... ఇది పెద్దవాళ్ళ విషయం.. మీరు కూడా గొడవ సేయకుండా మరోచోట సేసుకోండి గుడిసెలు... అంటున్నారు బాబయ్యా... తమరైనా మాకు న్యాయం




చెయ్యాలి" అంటూ మరోసారి హృదయ విదారంగా ఏడుస్తూ ప్రాధేయపడుతున్న అతన్ని చూసి నేను తీసుకున్న నిర్ణయం.. మరునటి రోజు నన్ను కోర్టుకి కూడా వెళ్ళనీయకుండా చేసిందంటే... నాకే నమ్మలేని విధంగా వుంది.

అతనికోసం నేను ఎదురు చూస్తూనే ఉన్నాను. తనతోపాటు అన్యాయమైపోయిన వారినందరినీ కోర్టుకి తీసుకు వస్తానన్నాడు. జడ్జిగారికి తన కష్టాన్ని వివరించుకుంటానన్నాడు. ఎలాగైనా ఆ రాజకీయ నాయకులకి బుద్ధి చెబుతానన్నాడు" చాలా అన్నాడు.

కాని ఎంతసేపయినా అతని జాడ మాత్రం లేదు.

మరికొద్ది సేపటికే అతను రాకపోవడానికి గల కారణం మా జూనియర్ చెబుతుంటే వా

కళ్ళల్లో తిరిగిన ఆ కన్నీళ్ళకే సమాధానం చెప్పలేకపోయాను.

వాళ్ళూ... వాళ్ళూ... కుమ్మక్కైయారట... కేసు వేయరట... అని వీళ్ళందరూ కోర్టుకెక్కుతున్నారని తెలుసుకున్న ఆ రాజకీయ నాయకుడు గుడిసెకి ఐదొందల రూపాయల చొప్పున ఇచ్చాడట. అలా ఐదొందలకి వాళ్ళని వొప్పించడానికి కష్టపడ్డ ఓ అతనికి ఐదువేలు ఇచ్చాడట.

ఇలా వందలు పారేసి న్యాయాన్ని చంపేసి ఆ చచ్చిపోయిన న్యాయం మీద ఫైవ్‌స్టార్ హోటళ్ళు కడుతున్నారంటే... తప్పు ఈ పేదవారిదా.. ఆ పెద్ద మనుషులదా.

ఆలోచిస్తూ ఆ బ్యానర్ల వంక చూస్తున్న నేను

ఎదురుగా కోలాహలం పెరగటంతో ఈ లోకంలోకి వచ్చి చూశాను. వరుసగా దాదాపు ఓ పదికార్లు వచ్చాయి.

దాంట్లోనించి హుందాగా దిగారు.. రాజకీయ నాయకులు.. పోలీసు ఆఫీసర్లు... తదితర వర్గమంతా.

ఆ బిరుదులు స్వీకరించటానికి సిద్ధంగా వున్న వాళ్ళల్లోని వ్యక్తి మరింత హుందాగా నడుస్తున్నాడు.

సభ ప్రారంభించడానికి ముందుగా ఆ వేదికకి కొద్ది దూరంలో విగ్రహారూపంలో ఉన్న గాంధీ మహాత్ముణ్ణి పూలమాలాంకృతున్ని చేద్దామన్న అభిప్రాయంతో దండ పట్టుకుని ముందుకు నడుస్తున్నారు మంత్రిగారు.

ఆయనే.. ఎమ్మెల్యేగా కారు యాక్సిడెంట్ చేసింది.

మంత్రిగా అయిన తర్వాత ఓ ఫైవ్‌స్టార్ హోటల్‌కి స్థలాన్ని ఆక్రమించుకుంది... ఆయనే.. నేటి.. పేదలపాలిటి పెన్నిధి.

మహాత్ముని విగ్రహానికి దండవేస్తున్న ఆయన ఎంతో ఉత్సాహంగా ఫోటోలు తీయించుకుంటున్నాడు. జేజేల నినాదాలు మధ్య..

గాంధీ మహాత్ముని కళ్ళల్లో ... కన్నీటి చెమ్మ.

ఇటువంటి వాడితో దండ వేయించుకోవాల్సి వచ్చిందా అన్న బాధ దానికి కారణం కావచ్చు. కాని ఏ పరిస్థితి గమనించే పరిస్థితిలో లేదు. నేటి ఈ పేదలపాలిటి పెన్నిధి... అధినాయకుడు.